COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 23 ఫిబ్రవరి, 2023.

## సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ కర్రి పార్వతమ్మ మృతికి సంతాపం

విశాఖ జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు, మహిళా ఉద్యమ నేత శ్రీమతి కర్రి పార్వతమ్మ గారి మృతికి సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నది. కామ్రేడ్ పార్వతమ్మ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం నుండి అతివాద, మితవాద చీలికల అనంతరం సిపిఎం పార్టీ నాయకురాలుగా నిలిచారు. తిమ్మరాజు పేటలోని తన ఇంటినే కమ్యూనిస్టు కేంద్రంగా మలిచి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. వీటికి జాతీయ, రాష్ట్ర నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, మోటూరు హనుమంతరావు, లావు బాల గంగాధర్, నండూరి ప్రసాదరావు వంటి ఎందరో నాయకులు హాజరయ్యారు.

మహిళా జాతీయ నాయకురాలు మల్లు స్వరాజ్యం, పుణ్యవతి వంటి వారితో కలిసి అనేక మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. సారా వ్యతిరేక ఉద్యమాన్ని ఈ ప్రాంతంలో ఉవ్వెత్తున నడిపారు. తన తుదికంటా కమ్యూనిస్టు కార్యకర్తలకు మార్గ నిర్దేశకులుగా నిలిచారు. వారి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి